హరీశ్‌రావుకు ఘన స్వాగతం

వెల్దండలో మాజీ మంత్రి హరీశ్‌రావుకు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు

అచ్చంపేట రూరల్/వెల్దండ/వంగూరు/చారకొండ, ఫిబ్రవరి 27: దోమలపెంట సమీపంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను వేలికి తీత పనులను పరిశీలించ డానికి వెళ్తున్న మాజీ మంత్రి హరీశ్‌రా వ్రు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, అచ్చం పేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, అలంపూర్ ఎమ్మెల్యే విజ యఉ గురువారం మండలంలోని హాజిపూర్ చౌరస్తాలో ఘన స్వాగతం పలికారు. మాజీ మంత్రి హరీశ్‌రావు హాజీపూర్ మీదుగా వెళ్తున్న సమాచారం తెలుసుకున్న అచ్చంపేట నియోజక వర్గంలోని ఎనిమిది మండలాల కు చెందిన బీఆర్ఎస్ నా యకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో కొద్ది సేపు శ్రీశైలం–హైదరా బాద్675 జాతీయ రహదారి స్తంభించి ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

ఆధైర్యపడొద్దు.. రాబోయే కాలం మనదే

బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు అధైర్యపడొద్దని పార్టీ అన్నింటికీ అండగా ఉంటుందని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. గురువారం మండలంలోని హాజీపూర్ గ్రామ చౌరస్తాలో కొద్ది సేపు నిలిచి కార్యకర్తలకు ధైర్య విఖ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆరాచక పాలనతో ప్రజలు 14 నెలలకే విసిగిపో యాలాని వారు ఇచ్చిన గ్యారెం టీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు గమనిస్తున్నారని రాబోయే కాలం మనదే అన్నారు.

హరీశ్‌రావును కలిసిన నేతలు

చారకొండలోని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి హరీశ్‌రావును బీఆర్ఎస్ శ్రేణులు కలిసి స్వాగతం పలికారు. కలిసిన వారిలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గజ్జియాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీను, యూత్ మండలాధ్యక్షుడు చండీశ్వర్‌గౌడ్, నేతలు రమేశ్, యాదగిరి గౌడ్ వెంకటయ్య ఉన్నారు.

అలాగే వంగూరులోని బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్‌రావ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్ డ్డి, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్య క్షుడు సురేందర్, ఎల్లాగౌడ్, శేఖర్, లక్ష్మణ్, మధుకర్‌రెడ్డి, శరత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

మాజీ ఎమ్మెల్యే మర్రితో..

ఎంజీకేఎల్ఐ కాల్వకు మరమ్మతు

జమ్ముగడ్డిని తొలగిస్తున్న దృశ్యం

కోడేరు, ఫిబ్రవరి 27: ఎంజీకేఎల్ఐలో భాగంగా రెవెన్యూ శివారులో ఉన్న మైనర్–2 కాల్వకు పడిన గండ్లను పూడ్చి మరమ్మతు చేయిస్తుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.15రోజుల కిందట ఎంజీకేఎల్ఐ బ్రాంచ్ కాల్వకు అను సంధానమైన మైనర్ 2 కాల్వకు గండ్లు పడి నీళ్లు వృథాగా పోతుండటంతో రైతుల పొలాలకు నీళ్లు నిలిచిపోయాయి. ఈ విషయా న్ని కోడేరు, ఖానాపూర్ రైతులు ఎంజీకేఎల్ ఐ ఈఈ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఈఈ రెండు రోజులుగా కాల్వలకు పడిన గండ్లను పూడ్చి వేయించారు. అలాగే కాల్వలో గడ్డిని తొలగించే పనులు కొనసాగుతుండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కాల్వను గతంలో కొంత మేరకు తవ్వి వదిలేశారని దీనిని పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో రికార్డుల పరిశీలన



అభ్యసన సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఎంఈవో

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 27 : మండలంలోని పలు పాఠశాలలను ఎంఈవో జీవన్‌కుమార్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యుల, విద్యార్థుల పలు రికార్డులను పరి శీంచా రు. అనంతరం విద్యార్థుల అభ్యసన సామర్యాలను పరి శీంచి తగు సలహాలు సూచనలు చేశారు. ఐనోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీహె చ్ం బాలస్వామితో కలిసి బొమ్మనపల్లి మండల ఉన్నత పాఠశాల, చేదురు బాబుతండా, కొర్రతండా, ఐనోల్ జెడ్పీ హె చ్ఎస్, ప్రాథమికోన్నత పాఠశాల, శివారుతండా, కన్యతండా, పెద్దతండా, అంకిరోనిపల్లితండా, చందా పుల్ పాఠశాలలను పరి శీంచారు. సీఆర్‌టీ హన్మంతు ప్రధా నోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కులగణనలో బీసీ జనాభా తగ్గించడం అన్యాయం

- **బీసీ సంఘాల నాయకులు**

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 27: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో బీసీ జనాభా తగ్గించడం అన్యాయమని బీసీ సంఘం నాయకులు శివశంకర్, విజేందర్‌సాగర్, సురేందర్‌జీ, ప్రజాపతి దూగుంట్ల నరేశ్ విమర్శించారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చెప్పిన బీసీ లెక్కలన్నీ కాకిలెక్కలేనని, కులాల వారీగా లెక్కలను ఎందుకు బహిర్గతం చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ నివేదిక ఆధారంగా 46.3 శాతం బీసీలు, 10శా తం ఉన్న ముస్లిం బీసీలను కలుపుకొని మొ త్తం 56.3 శాతం రిజ ర్వే షన్ అమలు చే యాలన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాలో బీసీ కుల సంఘం నాయకులతో ఎమ్మెల్సీ కవిత రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 28న జిల్లాలోని వెలమ ఫు క్ష్ హల్‌లో ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి నాయకులు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానిస్తున్న సీపీఐ నాయకులు

నాగర్‌క ర్నూల్ రూరల్, ఫిబ్రవరి 27: ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలనర్సింహ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణాచారి భవన్‌లో కల్వకుర్తికి చెందిన బీసం మైబు, తప్పెట రామస్వా మికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీపీఐ బడుగు బల హీన వర్గాల కోసం నిత్యం పోరా టాలు చేసిన ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు. సీపీఐ ప్రజల పక్షాన ఉండి పోరా టాలు చేయడంతో కొత్త వారు పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. కార్య క్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్య క్షుడు శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికీ సంపూర్ణ వ్యాధి నిరోధక టీకా

- **జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్ నాయక్**

పీహెచ్‌సీలో వ్యాక్సిన్ నిల్వలను పరిశీలిస్తున్న జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్ నాయక్

అమ్రాబాద్, ఫిబ్రవరి 27: ప్రతి చిన్నారికీ సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు అందించడమే లక్ష్యమని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని వటవర్లపల్లి గిరిజన పీహెచ్‌సీ, దోమలపెంట ఈగలపెంట ఆరోగ్య ఉపకేంద్రాలను తనిఖీ చేసి చిన్న పిల్లలకు అందించే టీకాలు, మందులు, రికార్డులు పరిశీలించారు. ప్రతి చిన్నారికీ బీసీజీ, పోలియో హైపటైటిస్ బీ వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయాలన్నారు. చిన్నారుల డ్యూ లిస్టు ప్రకారం టీకాలు చేసిన గర్భిణులు, చిన్నారుల వివరాలు యు–విన్ పోర్టర్‌లో తప్పకుండా నమోదుచేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టికను, మందులు, వ్యాక్సిన్ నిల్వలు, ఓపీ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, పర్యవేక్షణ సిబ్బంది యాదగిరి, అబ్దుల్‌సలీం, ఎమ్ఎల్‌హెపీలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడే డయల్ యువర్ డీఎం

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 27: జిల్లా కేంద్రంలోని డిపోలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు డిపో మేనేజర్ ఎ.యాదయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ గ్రామాల ప్రజలు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవా లని కోరారు. 9959226288కి సంప్రదించాలని తెలియజేశారు.

ఉచితంగా చికెన్, ఎగ్‌మేళా

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 27: జిల్లా కేంద్రంలోని జెడ్పీమైదానంలో గురువారం చికెన్, ఎగ్‌మేళా కార్య క్రమాన్ని స్నేహా ఫ్రెష్ చికెన్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉచితంగా చికెన్, ఎగ్ మేళా కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని చికెన్ ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ప్రమాదానికి గురైన బైకు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 27: రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలైన సంఘటన గురువారం జిల్లా కేంద్రంలో చోటు చేసు కుంది. స్థానికులు తెలిపి న వివరాలిలా.. మండలంలోని శ్రీపురం గ్రామానికి చెందిన రిజ్వాన్ తన బైక్‌పై వెళ్తుండగా జిల్లా కేంద్రంలో ని మినీ ట్యాంక్‌బండ్‌పై బైక్ అదుపుతప్పి కింద పడటంతో కాలుకు బలమైన గాయమయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం జిల్లా జనరల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు వితరణ

స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపిణీ చేస్తున్న నాయకులు

చారకొండ, ఫిబ్రవరి 27 : మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు సహకారంతో గాంధీ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం స్పోర్ట్స్ డ్రెస్‌లు వితరణ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో ఝాన్సీరాణి, గాంధీ యువజన సంఘం అధ్యక్షుడు పరంజ్యోతి, మాజీ సర్పంచ్ బాలేమియా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆగ్రో రైతు సేవా కేంద్రం తనిఖీ

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 27: మండలంలోని రైతు ఆగ్రో సేవా కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఎరువులు, పురుగు మందుల వివరాలను పరిశీలించారు. స్టాక్ రికార్డులను తనిఖీ చేశారు.

సంత ఏర్పాటు కరపత్రాలు విడుదల

ఊర్కొండ, ఫిబ్రవరి 27 : మండల కేంద్రంలో కూరగా యల సంత ఏర్పాటుకు సంబంధించిన కరపత్రాలను గురు వారం తాసీల్దార్ రాంకోటి, ఎంపీడీవో కృష్ణయ్య కరపత్రాలను విడుదల చేశారు.

కోనేరులో ఎన్డీఆర్ఎఫ్ బలగాల గాలింపు

సహాయక చర్యలను పరిశీలిస్తున్న జేసీ అమరేందర్

వెల్దండ, ఫిబ్రవరి 27: గుండాల అంబరామలింగేశ్వర స్వామి ఆలయ కోనేరులో మునిగిన జేపీనగర్ గురకుల ఇంటర్ విద్యార్థి ఓమేశ్ ఆచూకీ రెండు రోజులైనా లభ్యం కాలేదు. గురువారం మోటర్లతో నీటిని తోడి, 20మంది ఎన్డీఆర్ఎఫ్ సహాయక బలగాలు వచ్చి గాలింపు చర్యలు చేప ట్టినా ఫలితం లేకపోయింది. చికటి కావడంతో గాలింపు చర్యలను నిలిపేశారు. కోనేరును జాయింట్ కలెక్టర్ అమరేందర్ పరిశీలించారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

బాలానగర్ (రా జాపూల్), ఫిబ్రవరి 27: రాజా పూల్ పోలీస్‌స్టే షన్ పరిధిలోని మల్లెపల్లి పంచాయతీ, తిమ్మారెడ్డికుంట తండాకు చెందిన సబావట్ తార్యానాయక్ (40) బుధవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్సై శివానందం తెలిపారు. వివరాలిలా.. తార్యానాయక్ ఈ నెల 25న రామేశ్వరం జాతరకు వెళ్తానంటూ తల్లి గమిలీ వద్ద రూ.5వేలు తీసుకుని వెళ్లాడు. బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో తార్యానాయక్ మామ వెంకటయ్య, అత్త అమ్నీ తార్యానాయక్ మృతదేహాన్ని అంబులెన్స్‌లో తీసుకుని తిమ్మారెడ్డికుంటకు వచ్చారు. తార్యానాయక్ ఎలా చని పోయఱని గమిలీ ప్రశ్నించగా రామేశ్వరానికి బయలు దేరిన తార్యానాయక్ మంగళవారం ట్రాక్టరుపై వెళ్తుండగా మార్గమధ్యంలో ఫిట్స్ వచ్చింది. దీంతో ఆయనను తన భార్య పుట్టినిల్లు బాలానగర్ మండలం గుండేడు శివారులోని జీడిగుట్టతం డకు తీసు కొచ్చారు. రాత్రంతా ఫిట్స్ వస్తుండగా ఆయనను జడ్చర్ల దవాఖానకు తీసుకువెళ్లారు. అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు తార్యానాయక్ తల్లి గమిలీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రెండు సంవత్సరాల్లో ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం

- **ఎమ్మెల్యే వంశీకృష్ణ**

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బల్మూరు, ఫిబ్రవరి 27 : రానున్న రెండు సంవత్సరాల్లో ఉమమాహేశ్వర ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని మైలారం శివార్‌లో ఉమామ హేశ్వర 2.5 టీఎంసీల రిజార్వయర్‌కు అధికారులతో కలిసి ఆయన భూమిపూజ చేసి జేసీబీతో పనులను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్‌తో దాదాపు 57వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తామన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందిస్తుందని, ప్రాజెక్ట్‌కు నష్ట పోతున్న రైతులు సహకరించాలన్నారు. కార్య క్రమంలో గుత్తే దారు శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఎన్‌సీ విజయ భాస్కర్ డ్డి, ఈఈ శ్రీనివా స్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణరెడ్డి, డీఈలు బాలస్వామి, చందునాయక్, శ్రీనివాస్, రాంప్రసాద్‌రెడ్డి, ఏఈలు రమేశ్, నాయకులు వెంక టరెడ్డి, గిరివర్ధన్ గౌడ్, మోహన్ రెడ్డి శ్రీపతిరావు, లాల్ రెడ్డి మశన్న పాల్గొన్నారు.

మార్చి 2, 3న కేవీపీఎస్ రాష్ట్రస్థాయి సమావేశాలు

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 27: మతోన్మా దానికి వ్యతిరేకంగా దళితులు ఎదుర్కొం టున్న సమస్యలపై చర్చించడానికి మార్చి 2, 3వ తేదీలల్లో మహబూబ్‌నగర్‌లో నిర్వహించే కేవీపీఎస్ రాష్ట్రస్థాయి సమా వేశాలను జయప్రదం చేయాలని జిల్లా అధ్య క్షుడు అంతటి కాశన్న పిలు పునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో 11ఏండ్ల బీజేపీ పాలనలో దళితుల బతుకులు అభద్రతకు, దుర్భర దారిద్రంలోకి మారాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో 20శాతం ఉన్న దళితులకు 5శాతం మాత్రమే బడ్జెట్ కేటా యింపు చేశారని, ఇది దళితుల పట్ల వివక్ష కాదా అని ప్రశ్నించారు. బడుగు బల హీన వర్గాలకు ద్రోహం చేసే విధంగా బీజేపీ విధానాలున్నాయని, రాజ్యాంగాన్ని రక్షిం చుకోవ డానికి నేటి తరం సిద్ధం కావాలని కోరారు. మహా త్మా జ్యోతి బాపులే అంబేద్కర్ జయం తులను పురస్కరించుకుని ఏప్రిల్‌నెల మొత్తం మహానీయుల మాసంగా ప్రకటించి అంబేద్కర్ జన జాతరను అంటరానితనంపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ ప్రారం భిస్తారని రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరవుతారని, మార్చి 2న జరిగే సెమినార్‌కు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. నాయకులు బాలస్వామి, నిరంజన్, కృష్ణ, చంద్రయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల చేస్తున్న అంతటి కాశన్న తదితరులు

ఏకో క్లబ్ యాక్టివిటీలో పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్

యాక్టివిటీలో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 27: జిల్లా కేంద్రంలో ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో గురువారం ఏకో క్లబ్ యాక్టివి టీలో భాగంగా పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్ నిర్వ హించామని కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య తెలిపారు. ఈ పోటీని బాటనీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఎన్విరాన్‌మెంటల్ పొల్యూషన్ అండ్ వాటర్ కన్జర్వే షన్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై నిర్వ హించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించినట్లు తెలిపారు. విద్యార్థులు వివిధ ఏకో క్లబ్ యాక్టివిటీలను దృష్టిలో ఉంచుకుని పోటీల్లో పాల్గొనాలన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వనిత, ఉమెన్ ఎంపవర్‌మెంట్ అధికారి ఉమాదేవి, కోదండరాములు, రామకృష్ణ, శ్రీనివాసులు, దశరథం పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

విద్యార్థుల సామర్థ్యాన్ని తెలుసుకుంటున్న ఎంఈవో

లింగాల, ఫిబ్రవరి 27 : ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు అర్థమయ్యే రితీలో పాఠాలు బోధించాలని మండల విద్యాధికారి బషీర్‌అ హ్మద్ అన్నారు. గురువారం మండలంలోని శాయిన్ షా, మాడా పుల్, బాకారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను తనిఖీ చేసి పలు రికార్డులను పరి శీంచారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని, అలాంటి వారిపై శాఖ పర వైఖ చర్యలు ఉంటాయ న్నారు. అదేవిధంగా విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని పేర్కొన్నారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

శ్రీశైలంలో మహాశోభ

- **ఘనంగా శ్రీశైల మల్లన్న రథోత్సవం**
- **నయనానందకరం స్వామి, అమ్మవార్ల తెప్పోత్సవం**

రథోత్సవానికి హాజరైన భక్తులు

శ్రీశైలం, ఫిబ్రవరి 27: శ్రీశైల మహా క్షేత్రంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రధాన ఘట్ట మైన రథోత్సవాన్ని తిలకించేందుకు సుమారు 2లక్షల మంది భక్తులతో పుర వీధులు కిటకిటలాడాయి. గురువారం సాయంత్రం అర్చకవేదపండి తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంగళవాయిద్యాలతో అశేష జనవాహిని మధ్య స్వామివారి రథోత్సవం వైభవంగా సాగినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. రథోత్సవానికి ముందుగా ఆలయ ప్రాంగ ణం నుంచి స్వామి, అమ్మవారి ఉత్సవ మూర్తులను పల్లకీలో తీసు కొచ్చారు.

నయనానందకరం స్వామి, అమ్మవార్ల తెప్పోత్సవం

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్లకు ఆలయ పుష్కరిణిలో తెప్పోత్సవాన్ని నయనానందకరంగా జరిపించారు. అక్కమ హదేవి అలంకార మండపంలో ప్రత్యేక పూజలందుకున్న స్వామి, అమ్మవార్లను ఆలయ పుష్కరిణి వద్ద పుష్పాలంకరణ చేసిన తెప్పపై విహరిస్తూ భక్తులకు స్వామి, అమ్మవారు దర్శన మిచ్చారు.

చిరుత దాడిలో దూడ మృతి

మృతి చెందిన దూడను పరిశీలిస్తున్న ఖాదర్‌పాషా

లింగాల, ఫిబ్రవరి 27: చిరుతదాడిలో దూడ మృతి చెందిన ఘటన మండలంలోని క్యాంప్‌రాయవరం గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో గురువారం చోటు చేసుకున్నది. బాధిత రైతు సూర శేఖర్ కథనం మేరకు గ్రామానికి సమీపంలో ఆశ్రమ పాఠశాల పక్కనే వ్యవసాయ పొలం ఉన్నట్లు తెలిపారు. రోజు వారి మాదిరిగా బుధవారం తనకు ఉన్న గేదెలను మేత మేపి పొలంలో ఉన్న పశువుల కొట్టంలో కట్టేసి రాత్రికి ఇంటికి వచ్చాడు. తెల్లవారు జామున కొట్టం వద్దకు వెళ్లాగా దూడ మృతి చెంది కనిపించినట్లు బాధితుడు తెలిపారు. ఈ విషయాన్ని ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వగా బీట్ అధికారి ఖాదర్‌పాషా ఘటన స్థలాన్ని చేరుకొని పంచనామా నిర్వహించి చిరుతపులి దాడి చేసి చంపినట్లు అధికారులు నిర్ధారించారు. మృతి చెందిన దూడ విలువ దాదాపు రూ.15వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

కుటుంబాన్ని పరామర్శిస్తున్న మర్రి జనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 27: మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ లక్ష్మమ్మ తన యఱు బీఆర్ఎస్ యువ నాయకుడు సురేశ్ కుటుం బాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ డ్డి పరామర్శించారు. సురేశ్ అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందడంతో మర్రి గ్రామానికి చేరుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుం బాన్ని అన్నివిధాలా ఆదుకుంటామన్నారు. చిన్న వయస్సులో యువనాయకుడు సురేశ్ అకాల మృతిచెందడం పార్టీకి తీరనిలోటన్నారు. మర్రి వెంట పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు. అలాగే మండలంలోని ఇటీవల మృతిచెందిన బన్నె ఎల్లయ్య, అతినారపు శేఖర్ కుటుంబాలను పరామర్శించారు.

రేపు సిరుసనగండ్లలో వేలం పాట

చారకొండ, ఫిబ్రవరి 27 : సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 1వ తేదీన కొబ్బరికాయ, కొబ్బరి చిప్పలు, తలనీలాలు, లడ్డూ, పులిహోర, ప్రసాదాలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు చైర్మన్ రాముశర్మ, ఈవో ఆంజ నేయులు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రతాప్ గౌడ్

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 27: మండలంలోని మరికల్‌లో గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ ఎంపీపీ సూర్య ప్రతా ప్‌గౌడ్ బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. మండలంలో ఎవరు అనా రోగ్యంతో ఉన్న ఇబ్బంది పడకుండా వెంటనే మెరు గైన వైద్యం చేయిం చుకోవాలని వైద్య ఖర్చులు సీఎంఆర్ఎఫ్ నుంచి వచ్చే విధంగా చూస్తామని సూర్య ప్రతాప్ గౌడ్ పేర్కొన్నారు.మాజీ సర్పంచ్ కృష్ణవేణి, నరేంద్రచారి, నిరంజన్, పుట్ట రమేశ్, నారాయణ, ఎర్రయ్య, కృష్ణయ్య, లింగంగౌడ్ పాల్గొన్నారు.

తాపి మేస్త్రీల కమిటీ ఎన్నిక

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 27: పట్టణంలోని గురువారం తాపి మేస్త్రీ కార్మికుల సమావేశం నిర్వహిం చా రు. ఈ సమావేశం సీనియర్ తాపి మేస్త్రీలు వడ్డే వెం కటస్వామి, కృష్ణమనాయుడు, నాగరాజు సమక్షంలో నూ తన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కురుమూర్తి, ఉపాధ్యక్షుడిగా కర్నె నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా ఎల్లగౌ డ్, సహాయ కార్యదర్శులుగా కురుమయ్య, మద్దిలేటి, కో–శాధికారిగా రామకృష్ణ, కార్యవర్గసభ్యులుగా ఎండీ ఇలియాజ్, బాలయ్య, గోపాల్, రవి, రాంచందర్ తదితరులు ఎన్నిక య్యారు.

నర్సరీల్లో మొక్కలను పెంచాలి

నర్సరీలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఊర్కొండ, ఫిబ్రవరి 27 : నర్సరీల్లో మొక్కలను పెంచాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో కృష్ణయ్య హెచ్చరించారు. మండలంలోని జకినాలపల్లి, ఇప్పపాడ్ గ్రామాలను ఆయన గురువారం తనిఖీ చేశారు. నర్సరీలను పరిశీలించి గడ్డి, పిచ్చిమొక్కలు పెరిగి ఉండడంతో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లను మందలించారు. అలాగే కార్య క్రమంలో ఎంపీవో లక్ష్మణ్‌నాయక్, ఏపీవో నర్సింహా, పద్మ పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూనియన్ సభ్యులు

అచ్చంపే